వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 229 శుక్రవారం | 15 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




8లో

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

- బృందాలుగా వచ్చి సోదాలు
- స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన అధికారులు
- ఆమె ఫోన్లను సీజ్ చేసిన అధికారుల బృందం





# 'కావ్య'ను మార్చాల్సిందే..!

**బీఆర్ఎస్‌లో తిరుగుబాటు**

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యమ కారులు

**వారసత్వ రాజకీయాలపై మండిపాటు**

కేయూ జేఏసీ, ఉద్యమకారుల ప్రత్యేక సమావేశం

**నిర్ణయం మార్చుకోకుంటే బుద్ధి చెబుతామంటూ వార్నింగ్**

బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు కక్కుతోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో ఒక్కొక్కరు కారు దిగి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. దీనికితోడు వరంగల్ పార్లమెంట్ టికెట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనయ కడియం కావ్యకు కేటాయించడంతో పార్టీ శ్రేణులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాయి. తెలంగాణ ఉద్యమంతోగాని, పార్టీతోగాని ఎలాంటి సంబంధంలేని కావ్య అభ్యర్థిత్వాన్ని వారు తట్టుకోలేక పోతున్నారు. ముఖ్యంగా వారసత్వ రాజకీయాలపై మండిపడుతున్నారు. బీఆర్ ఎస్, కేసీఆర్, కేటీఆర్ లకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే కడియం కుటుంబానికి టికెట్ కేటాయించడమంటే ఉద్యమకారులను అవమానించడమే అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి కావ్యను మార్చాల్సిందే నంటూ అల్టిమేటం జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైతం పార్టీ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. పార్టీ అధిష్ఠానం తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామంటూ హెచ్చరిస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..




8లో

## ఓటరు చైతన్యంపై అవగాహన

స్వీప్ -2024 పై అవగాహన కార్యక్రమం

## వరంగల్ ఎంపీ సీటుకై సీపీఐ పట్టు

ఢిల్లీలో అగ్రనేతలను కలిసిన అభ్యర్థి బీఆర్ లెనిన్



8లో..



8లో

## నాయబ్ తహసిల్దార్‌పై దాడి హేయమైన చర్య

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ డిమాండ్

# 'కావ్య'ను మార్చాల్సిందే..!



**బీఆర్ఎస్‌లో తిరుగుబాటు**

**తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యమ కారులు**

**వారసత్వ రాజకీయాలపై మండిపాటు**

**కేయూ జేఏసీ, ఉద్యమకారుల ప్రత్యేక సమావేశం**

**నిర్ణయం మార్చుకోకుంటే బుద్ధి చెబుతామంటూ వార్నింగ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ఉద్యమంతోగాని, పార్టీతోగాని ఎలాంటి సంబంధంలేని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనయ కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించడంపై పార్టీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. పార్టీ సభ్యతమే లేని ఆమె అభ్యర్థిత్వాన్ని తట్టుకోలేక పోతున్నారు. వారసత్వ రాజకీయాలపై మండిపడుతున్నారు. మతాంతర వివాహం చేసుకున్న ఆమె అసలు ఎస్సీనే కాదంటున్నాయి. వరంగల్ లోక్ సభ సెగ్మెంట్ పరిధిలో కనీసం వెయ్యి ఓట్లు కూడా లేని బైండ్ల సామాజిక వర్గానికి టికెట్ కేటాయించడం మాల, మాదిగలను అవమానించడమేనంటూ మండిపడుతున్నాయి. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే కడియం కుటుంబానికి టికెట్ కేటాయించడమంటే ఉద్యమకారులను అవమానించడమే అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు కేయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి కావ్య అభ్యర్థిత్వాన్ని తప్పుబడుతున్నారు. కేసీఆర్, కేటీఆర్ తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామంటూ వార్నింగ్ ఇస్తున్నారు.

### ఉద్యమకారులకివ్వాలి..

వరంగల్ పార్లమెంట్ టికెట్ ను ఉద్యమకారులకే ఇవ్వాలన్న వాదన గత కొంత కాలంగా బలంగా వినిపిస్తుంది. గతంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించిన ఉద్యమ కారులు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు ఇదే సూచించారు. ఈ మేరకు బీఆర్ ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు, పార్టీలోని ప్రముఖులకు వినతి పత్రాలు అందజేశారు. పార్టీలో సభ్యత్వం లేనివారికి, తెలంగాణ ఉద్యమంతో సంబందం లేని వారికి ఎట్టి పరిస్థితిలో టికెట్ కేటాయించరాదంటూ విజ్ఞప్తి చేశారు. కాదు..కూడదని టికెట్ కేటాయిస్తే వారిని ఓడించేందుకు పనిచేస్తామంటూ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లారు.

### ఆశలు గల్లంతు..

వరంగల్ లోక్ సభ స్థానంపై బీఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు ఆశలు పెట్టుకున్నారు. తమకు టికెట్ ఇవ్వాలంటూ పార్టీ అగ్రనేతలకు వినతులు ఇచ్చారు. ఉద్యమ కారులకు టికెట్ ఇస్తే గెలిచే అవకాశాలున్నాయంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కాని అధినాయకత్వం వారెవరినీ పట్టించుకోలేదు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సైతం ఈ సీటుపై ఆశలు పెట్టుకున్నారు. తొలుల రమేష్ పేరే బలంగా వినిపించింది. తర్వాత ఏమైదోఏమో కాని కడియం కావ్యను కేసీఆర్ అనౌన్స్ చేశారు. దీంతో మనస్థాపానికి గురైన అరూరి పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. తీరా బీజేపీలో చేరడానికి సిద్ధం కాగా అప్పుడు దిగొచ్చిన అధిష్ఠానం బుజ్జగింపులకు తెర లేపింది.

### ఉద్యమకారుల సమావేశం..

వరంగల్ పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించిన నేపథ్యంలో ఆశావహులంతా సుబేదారిలోని బీఆర్ ఎస్ పార్టీకి చెందిన ఓ నేత స్వగృహంలో ప్రత్యే సమావేశం నిర్వహించారు. కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గి కేసీఆర్ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో జరిగిన నియోజకవర్గ సమావేశానికి తమను పిలువకుండా కడియం మమ్ములను అవమానించారని ఆరోపించారు. కడియం శ్రీహరి కుట్రలకు డాక్టర్ తాటికొండ రాజయ్య, అరూరి రమేష్ బలి అయ్యారని, వారు పార్టీ వీడి వెళ్లిపోయారని ఆరోపించారు. సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ ని కూడా కడియం బలి చేశాడన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పునరాలోచించాలని కోరారు. లేకపోతే ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ ఎస్ ఉనికి కష్టంగా మారుతుందని హెచ్చరించారు. ఒకే కుంటుంబానికి రెండు పదవులు ఎలా ఇస్తారంటూ నిలదీస్తున్నారు. దళితుడిగా చెలామణి అవుతున్న కడియం శ్రీహరి దళిత జాతికి ఒరుగబెట్టింది ఏమి లేదని మండి పడుతున్నారు. తన కూతురి కోసం బ్లాక్ మెయిల్ చేసి టికెట్ ఇప్పించుకున్నాడని ఆరోపించారు. అసలు కడియం కావ్య ఎస్సీ కాదన్నారు. పొరుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిని మతాంతర వివాహమాడిందని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వుడ్ అయిన వరంగల్ లోకసభ సీటును నిజమైన ఎస్సీ నాయకుడికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ద్వితీయ శ్రేణి నాయకత్వన్నీ ఈ జిల్లాలో ఎదుగకుండా చేసిన దళిత దొర కడియం శ్రీహరి అని విమర్శించారు. అభ్యర్థి మార్పు లేకుంటే రెండు, మూడు రోజుల్లో మా కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ ఎస్ రాష్ట్ర నేతలు చింతల యాదగిరి, బోడ డిన్న, జోరిక రమేష్, బండి రజినికుమార్, బొల్లికొండ వీరేందర్ స్థానిక నేతలు బుద్దే వెంకన్న, పొలపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన పసునూరి..

వరంగల్ పార్లమెంట్ సీటు విషయంలో కేసీఆర్ మాదిగలకు అన్యాయం చేశాడని అసంతృప్తితో ఉన్న వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు, నవీన్ రాజ్ తదితరులతో కలిసి హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్లమెంట్ ఎన్నికలముందు బీఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నిన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీఆర్ ఎస్ ను వీడి బీజేపీలో చేరి 24 గంటలు కాకముందే పసునూరి దయాకర్ పార్టీ వీడడం చర్చనీయాశంగా మారింది.



# ఆనందంగా జీవించాలి

## మట్టెవాడ సీఐ తుమ్మ గోపి



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వర్తించి శుక్రవారం పదవీ విరమణ పొందిన వి.రవీందర్ ను మట్టెవాడ సీఐ తుమ్మ గోపి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో రిటైర్మెంట్ తప్పనిసరి అన్నారు. రిటైర్మెంట్ తర్వాత ఆనందంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మూడు రోజుల జైలు..

వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ శ్రీధర్ తెలిపారు. ఈనెల 13న దేశాయిపేటకు చెందిన తిరుపతి పాపయ్యపేట నుంచి ఆటోనగర్ కి వెళుతుండగా ఎంజీఎం సెంటర్ లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతనిపై శుక్రవారం కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మూడు రోజుల జైలు శిక్ష విధించి మహబూబాబాద్ సబ్ జైలుకు పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

### వాహనాలు నడిపిన మైనర్ల గుర్తింపు..

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు నడిపిన ఐదుగురు మైనర్లను గుర్తించినట్లు ట్రాఫిక్ సీఐ శ్రీధర్ తెలిపారు. వీరిని జువైనల్ కోర్టులో హాజరు పరచగా వారిని రెండు రోజులపాటు బాలల అబ్జర్వేషన్ హోం కు పంపినట్లు ఆయన వివరించారు. ఇకపై వాహనాలు నడిపే మైనర్లను పట్టుకొని చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

# అబ్ధిదారులకు చెక్కులు అందచేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని అంబెడ్కర్ భవన్ లో శుక్రవారం రూ.3.60కోట్ల విలువ కలిగిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదలకు వరం లాంటిదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, కాజిపేట తహసీల్దారు భావుసింగ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజయ్య యాదవ్, మానస రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతన వెతలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు మార్చి మొదటి తారీకు వేతనాలు జమ చేసిన ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కేవలం 1500 వందల నుంచి 2000 వేల మంది ఉన్న ఎయిడెడ్ ఉద్యోగుల వేతనాలను 15వ తేదీ గడుస్తున్నా కూడా జీతాలు జమ చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ కుమార్ గౌడ్ అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగులందరికీ మొదటి తేదీన వేతనాలు అందజేస్తామని చెప్పి అదే మాట ప్రకారం అన్ని వర్గాల ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్న ప్రభుత్వం ఎయిడెడ్ ఉద్యోగులను విస్మరించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి తారీకు జీతాలు రాకపోవడం వల్ల అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు రావడం, బ్యాంకులలో ఈఎంఐలు కట్టక సిబిల్ స్కోర్ పడిపోవడం జరుగుతుందన్నారు. కాబట్టి, ప్రభుత్వం మిగతా ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలతో పాటు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు మొదటి తారీకున వేతనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఓటును నమోదు చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవ హారం ఏర్పాటు చేశారు. వెల్లంపల్లి మరియు పోచారం గ్రామాలలో ఎంపీడీఓ, సీఐ, ఎంపీఓలు హాజరైనారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు ఇంట్లో పెద్దలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో, తహసీల్దారు ఏవీ బాస్కర్, సీఐ రవిరాజ్, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీధర్, ఎలక్షన్ డీటీ ఆర్ఐ శివ, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో మానవహారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ అందరూ వీధులలో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించి, గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్వేత మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా స్వీప్ ఆధ్వర్యంలో ఈ మానవహారం నిర్వహించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నిర్భయంగా, కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅచ్చ సుదర్శన్ మాట్లాడుతూ స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ప్రోగ్రామ్ కింద ఎలక్టోరల్ రోల్‌లో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్‌లో వారి ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మారిన, మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం గురించి ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామస్తులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, గ్రామ కార్యదర్శి శ్వేత, గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, కారోబార్ చంద్రమౌళి, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య పితామహుడు కాన్షీరాం

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మంద శ్యామ్



**వరంగల్ వాయిస్, కేయూ :** బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మాన్యశ్రీ కాన్షిరామ్ 90వ జయంతి కార్యక్రమం బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మంద శ్యామ్ హాజరై ముందుగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్షిరాం బహుజనుల ఆశా కిరణమని, బహుజన రాజ్య పితామహుడని అన్నారు. ఆయన ఆయుధ కర్మాగారంలో ఉద్యోగం చేస్తూ తన 30వ ఏటనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన అనే పుస్తకానికి ప్రేరేపితుడై దేశంలో 100కు 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాధికారం తీసుకువచ్చి ఒక సాధారణ మహిళైన మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షిరాం దని కొనియాడారు. ఎలాంటి పదవులు ఆశించకుండా ఆయన అనునిత్యం దేశంలోని బహుజనుల గురించి ఆలోచించడమే కాక, రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు. ఆత్మీయ అతిథులు బీఎస్పీ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఒంటెరు చక్రి, అధ్యక్షుడు ఎల్తురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాన్షిరాంను ఆదర్శంగా తీసుకొని డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఐపీఎస్ పదవీ ఇంకా ఆరేళ్ల సర్వీస్ ఉండగానే నెలకు 3లక్షల జీతం వదులుకొని తన ఐపీఎస్ పదవికి రాజీనామా చేసి తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా బీఎస్పీ పార్టీలో చేరాడని అన్నారు. కాబట్టి ఆయన వెంట రాష్ట్రంలోని బహుజనులంతా నడవాలని మద్దతు తెలిపాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాయావతిని దేశ ప్రధాని కావడం కోసం తెలంగాణలో ఉన్న పార్లమెంటు సీట్లలో బీఎస్పీని గెలిపించాలని, ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు పుల్లా కిషన్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ సోల్తి కిరణ్ గౌడ్, బహుజన విద్యార్థి సంఘం నాయకులు బండారి పృథ్వీ రాజ్, దాసరి అఖిల్, కారం జగదీష్, రఘునాథ్, ఏనుముల సునీల్, మేరుపుల వేణు, అడెపు ప్రవీణ్, కుమ్మరి శ్రీనాథ్, పాడుగుల వివేక్, ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మందా నరేష్, మచ్చ పవన్, కార్తీక్, మధు గౌడ్, సృజన్, రత్నం ఇంకా 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, పరకాల :** రెడ్ క్రాస్ హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి :బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు ద్వారా బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, శ్రీకాంత్, గంగాధర్, అరుణ్ కుమార్, సుమంత్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు రాజ్యాధికార ప్రదాత కాన్షీరాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార ప్రదాత కాన్షీరాం అని బీఎస్పీ పాలకుర్తి నియోజక వర్గ ఉపాధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతి కార్యక్రమాన్ని నియోజకవర్గం తొర్రూరు మండల అధ్యక్షుడు దోనుక రహీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణలో అభినవ కాన్షీరాం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు సాగుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని తన వ్యూహాలకు పదునుపెట్టారు. రాజకీయ దురంధరులకు ఏమాత్రం తీసి పోకుండా రాజకీయ చతురతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి దోనుక ఐలయ్య, మండల కార్యదర్శి మంగలపెల్లి శ్రీకాంత్, మండల సోషల్ మీడియా ఇంచార్జి దొనుక యాకూబ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 49వ డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ 49వ డివిజన్ లో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ప్రగతి నగర్ కాలనీ నాగేంద్ర నగర్ లో పర్యటించి డివిజన్ లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రగతినగర్ కాలనీలో రూ. 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అక్కడ స్థానికులు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరగా, త్వరలోనే ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే స్పందించి అతి త్వరలోనే పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైందని, ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రాజమల్లా రెడ్డి, మాజీ కార్పొరే టర్ ఏ. నాగరాజు, కట్ల రఘుపాల్ రెడ్డి, వంగాల తిరుపతి రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నాగపురి కారం, బోనాల సత్యం, సయ్యద్, వి. అరుణ తదితరులు పాల్గొన్నారు,

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

## పోస్టర్లను ఆవిష్కరించిన డీఈఓ అబ్దుల్ హై



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెలలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్లను శుక్రవారం హనుమకొండ జిల్లా డీఈఓ అబ్దుల్ హై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాన్య జనానికి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందకుండా వారి పట్ల వివక్షత చూపుతున్న నేతలు, అధికారులను కట్టడి చేసే చట్టం సమాచార హక్కు చట్టమని తెలిపారు. పాలకులు, అధికారులు లోపభూయిష్టంగా, నిబంధనలకు విరుద్ధంగా పరిపాలన సాగిస్తే అలాంటి లోపభూయిష్ట విధానాలను వెలుగులోకి తెచ్చే చట్టం సమాచార హక్కు చట్టమన్నారు. ఇంతటి విశిష్టతను, ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ చట్టం భారతదేశంలోనే చట్టాలలో కెల్లా అత్యఅద్భుతమైన చట్టం సమాచార హక్కు చట్టమని, ఈ చట్టం భారతదేశంలోనే నెం వన్ చట్టంగా నిలుస్తుందని అబ్దుల్ హై పేర్కొన్నారు. ఈ చట్టం భారతదేశంలో 2005 అక్టోబరు 12న అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం మొట్టమొదటిసారిగా స్వీడన్ దేశంలో 1776లో అమలులోకి వచ్చిందని తెలిపారు. అమెరికాలో 1966లో, ఫ్రాన్స్ లో 1993లో, ఇంగ్లాండులో 2000లో, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో 2002 సంవత్సరం నుంచి సమాచార చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంతో గాడి తప్పుతున్న పరిపాలనను గాడిలో పెట్టవచ్చునని, పరిపాలనలో పరిపక్వతను తీసుకురావచ్చునని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవచ్చునని, ఆ పథకాలు ఏ విధంగా అమలు అవుతూన్నాయి అనేది తెలుసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందుతున్నాయా? లేదా పేద ప్రజల పేరు చెప్పి అనర్హులు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారా? అనేది తెలుసుకోవచ్చునని తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన గిరిజనలు కోసం గిరిజన సంక్షేమం కోసం వెచ్చిస్తున్న నిధులు వివరాలను తెలుసుకోవచ్చునన్నారు. ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేయవచ్చునని, గ్రామ పంచాయితీ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్, కలెక్టర్ కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయం మొదలగు ఏ ప్రభుత్వ కార్యాలయంనైనా తనిఖీ చేసే అధికారం ప్రజలకు ఉందన్నారు.

## మండల ప్రజా పరిషత్ నిధులతో గ్రామాల అభివృద్ధి



**వరంగల్ వాయిస్, ములుగు :** మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మండల ప్రజా పరిషత్ నిధుల సీసీ రోడ్లకు ఏర్పాటు చేసి ఆ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శుక్రవారం చేపట్టిన నేషనల్ హైవే నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు 6లక్షలు వీవర్స్ కాలనీలో రూ.2 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ములుగు ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అదే విధంగా ములుగు పట్టణంలోని బృందావన కాలనిలో రూ.14లక్షల వ్యయంతోని సైడ్ డ్రైనేజీ కాలువల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూనే ములుగు పట్టణ అభివృద్ధి కోసం నిత్యం పాటు పడుతానని అన్నారు. రానున్న రోజుల్లో ములుగు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జానమ్మ, గడ్డమిది భాస్కర్, గమ తక్కళ్లపెల్లి రామారావు, చింత రాజు, చింత చిన్న రాజు, గణేష్, శ్రీను, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**వరంగల్ వాయిస్, మడికొండ :** మడికొండ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామని కుమారస్వామి నేతృత్వంలో పద్మశాలి సంఘాల ప్రతినిధులతో కలసి పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు కామని మల్లేష్ మాట్లాడుతూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. పద్మశాలి సంఘాల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ల రవి, కన్నె మల్లేశం, పోతరాజు ప్రకాష్, పొట్లబతిని లక్ష్మణ్, పొట్ల పొట్లబత్తిని సారంగపాణి, చిదురాల వెంకటేశ్వర్లు, తోట భిక్షపతి, నల్ల రాజు, పెంట రాజు, అంకం భిక్షపతి, నల్ల వీరస్వామి, కూరపాటి మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ముఖేష్‌కు అండగా నిలుస్తాం

### టీవీబీజేఏ జిల్లా అధ్యక్షుడు గుండోజు శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుండోజు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున జర్నలిస్ట్ ముఖేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులు సరైనవి కావని, సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను, చట్టాలను కల్పించబడ్డాయని, వాటిని సరైన రీతిలో వినియోగించుకుని, సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. జర్నలిస్టు ముఖేష్ పై జరిగిన దాడిని ప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నామని, న్యాయ పోరాటంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రా చారి మాట్లాడుతూ జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని న్యాయపోరాటంలో ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, అనుపోజు పూర్ణచంద్ర రావు, ఎర్రోజు అశోక్, జుజ్జూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా కుమ్మరి నీలక్క



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ 62వ డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా కుమ్మరి నీలక్కని శుక్రవారం నియమించారు. హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమ రవీందర్ యాదవ్ చేతుల మీదుగా డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ గెలిపించడం కోసం తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి మొగిలి, ప్రసన్నలత, లక్ష్మి, కోమల, ప్రవంతి, కవిత, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, ములుగు :** మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మమిడిషెట్టి కోటి నానమ్మ దశ దిశ కార్యక్రమానికి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గోల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, ములుగు ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ల భరత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి అంగోత్ వంశీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రమోద్ కుమార్‌ను కలిసిన నాయకులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు తీసుకున్న సీహెచ్ ప్రమోద్ కుమార్‌ను వివిధ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో శాయంపేట మాజీ సర్పంచ్ కందగట్ల రవి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చి రెడ్డితో పాటు మండల నాయకులు మారేపల్లి రవీందర్, ఎండీ వలీ హైదర్, చిట్టి రెడ్డి జంగారెడ్డి, మండల అధికార ప్రతినిధి చిందం రవి, లడే రాజ్ కుమార్, వరదరాజు, దుబాసి కృష్ణమూర్తి శాయంపేట-2 ఎంపీటీసీ దైనంపల్లి జమున సుమన్, మారేపల్లి మోహన్ తదితరులున్నారు.

## నూతన ఎస్సైని కలిసిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గూగులోత్ వెంకన్నను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గొల్లపెల్లి సంతోష్ కుమార్, మండల నాయకులు గూడెల్లి రంజిత్, కూరపాటి వెంకటేశ్వర్లు, గూడెల్లి ప్రభాకర్, గొనె సంపత్, కూరపాటి యాకన్న, బోగా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పాదపూజ, హాల్ టికెట్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఆర్డీఎఫ్ కల్లెడ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు వారిచే హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి మాట్లాడుతూ పరీక్షలు రాయబోయే విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, ఉపాధ్యాయుల సహకారంతో మంచి గ్రేడ్స్ సాధించాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉప ప్రధానోపాధ్యాయులు మహేందర్, కోఆర్డినేటర్స్ అనిల్, సంతోష్, రమేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సూర్య



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి నానమ్మ మామిడిశెట్టి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా, శుక్రవారం నిర్వహించిన దశదిన కర్మకు మంత్రి సీతక్క తనయుడు సూర్య హాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కమలమ్మ మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్య వెంట కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ మిల్కూరి ఐలయ్య ,వెంకటాపూర్ ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, సీనియర్ నాయకులు రావుల రాజేశ్వరరావు, నేపాల్ రావు, లక్కీ అనిల్, చక్రపు రాజు, ఎనబోతుల రఘు, బుస గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## గూడేపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని కొడవటంచ సెక్టారు పరిధిలోని గూడేపల్లి, గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్ వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్ రజిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటి నుంచి అందే పోషకాల గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు, బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు తృణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, రజిత, కల్పన, లలిత, రజిత, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల పట్ల ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకులంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. జీపీఏ 10/10 సాధించే విధంగా విద్యార్థులు పరీక్షలు రాయాలన్నారు. చదువులలో రాణించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అందెం కరుణాకర్ రెడ్డి మేడి రమేష్ గౌడ్, వల్ల వేణు, దామెర గణేష్, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, వైనాల రాజు, కోటేశ్వర్ బాలరాజు, మేకల, విష్ణు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడు తన హక్కులను వినియోగించుకోవాలి

### అదనపు కలెక్టర్ ఎం డేవిడ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల న్యాయపరమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అంశంపైన, వినియోగదారుల పరిరక్షణ చట్టం వివరాలు, సేవలు, ఫిర్యాదులు, బాధ్యతలకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకొని సేవలను పొందాలన్నారు. 2020 సంవత్సరంలో జిల్లాలో కలెక్టరేట్ లో వినియోగదారుల సమాచార కేంద్రం (సీసీఐసీ) ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినియోగదారుల కోసం న్యాయపరమైన, బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశాన్ని పొందుపరచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని తెలిపారు. దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి కచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, హార్టికల్చర్ అధికారి మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, డీసీఐసీ ఇంచార్జి వి.సుధాకర్, చైర్మన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు, మహబూబాబాదు వినియోగదారుల సంక్షేమ సంఘాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతను పెంపొందించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మహిళల్లో సాధికారతను పెంపొందించేందుకు, వారిలో దాగి ఉన్నప్రతిభను వెలికి తీయడం కోసం జన శిక్షణ సంస్థ వారి ప్రోత్సాహంతో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సదుపాయకర్త కుక్కల కల్పన నిర్వహణలో గట్ల కనపర్తి గ్రామంలో బీసీజి కో -ఫార్మర్స్ తో 90 రోజుల కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ 90 రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో జన శిక్షణ సంస్థ ఏరియా సూపర్ వైజర్ సుజిత్ పాల్గొని మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ నేర్చుకోవడమే కాదు, వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను కుట్టిచ్చి అందించే విధంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజ్వల్ శాయంపేట అసోసియేట్ పీయం మేనేజర్ అక్కల రమేష్ మాట్లాడుతూ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అమలు చేస్తున్నటువంటి హెచ్ అండ్ ఎం ప్రాజెక్టు కార్యక్రమాల్లో భాగంగా మహిళలలో జీవనోపాధులను మెరుగుపరచడానికి ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయడం కోసం జేఎస్ఎస్ సంప్రదించగా జేఎస్ఎస్ సహకారంతో గ్రామంలో 20మందితో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి మహిళలు సమానంగా అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారని నిరూపించుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 20మంది మహిళలకు సహకారంతో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సూపర్ వైజర్లు తిరుపతి, రాజు, జేఎస్ఎస్ నుంచి శిక్షణ నిర్వాహకులు మమత, గ్రామంలో బీసీజి కో ఫార్మర్స్ సవిత, అనురాధ, మహాలక్ష్మి, రోజా, స్రవంతి, దివ్య, సంధ్య, సుకన్య, సంగీత. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**వరంగల్ వాయిస్, పరకాల :** చేయి చేయి కలుపుదాం, సేవ చేయ కదులుదాం, ప్రజల కోసం మనమంతా ప్రతి నిమిషం బ్రతుకుదామనే నే నినాదంతో ప్రారంభమైన మాతృభూమి రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం జడ్పీహెచ్ఎస్ వెల్లంపల్లి పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఎంపీఈఓ పి భాస్కర్ మండల పంచాయతీ అధికారి ఇందిర, పరకాల సీఐ రవి రాజు, తహసీల్దార్ వెంకట భాస్కర్, వెల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాతృభూమి ఫౌండర్ ప్యారసాని మంజుల, మాతృభూమి రాష్ట్ర అధ్యక్షుడు పారసాని రమాకాంత్ లను అభినందించారు. వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ శ్రద్ధగా చదువుకొని ఎన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించి, కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, అందరూ మంచి స్థితిలో ఉండాలన్నారు. ఈ సమావేశానికి పోరిక ఉదయ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.నవీన్ కుమార్, మోరే కొమురయ్య, ప్రతాపగిరి శ్రీనివాస్, కె.అరుణ, కె.అనితలు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వీధి కుక్కల ముప్పు నుంచి తమ పిల్లలను రక్షించుకోవడానికి పిల్లలను ఒంటరిగా ఎక్కడికి వెళ్లనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సులోని ఠాగూర్ విద్యా మందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ గోపు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ర్యాలీలో కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని మాట్లాడారు. కొన్ని ప్రాంతాలలో వీధి కుక్కలు సంచరించడం వలన ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయని, ఈ కుక్కలకు దూరంగా మనం వెళ్లాలన్నారు. చిన్నపిల్లల చేతుల్లో తినుబండారాలు కుక్కలు తీసుకెళ్లడానికి ప్రయత్నించి వారిపై దాడి చేసి గాయపరచడం వలన కొంతమంది చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. వీధి కుక్కల ముప్పు పై విద్యార్థులకు అవగాహన కార్పొరేటర్ మరుపల్ల రవి కల్పించి ఠాగూ ర్ పాఠశాల నుంచి ఉర్సు బొడ్రాయి ఉర్సు జెండా, ఉర్సు కుమ్మరివాడ మీదుగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్ గోపు ప్రవీణ్ కుమార్, టీచర్లు బన్నీ, నగేష్, సలాం మియా, ఎస్సీ శేఖర్, ఎండీ షావుకతుల్లా, సీహెచ్ సతీష్, బి.సురేష్, జె.స్వరూప, బి.వర్ష, బి.ధనలక్ష్మి, జవాన్ ప్రశాంత్ ఉన్నారు

# కుల అభ్యున్నతికే పెరిక కుల కార్పొరేషన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పెరిక కుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డే రవీందర్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పెరిక కుల అభివృద్ధి, సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రత్యేక పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటును హర్షిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను పెరిక కుల అభివృద్ధికై ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పెరిక కుల సంఘం నాయకులు డా.సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ పెరిక కుల సంఘం అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతగా పార్టీలకూ అతీతంగా కొత్త ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ గౌరవ అధ్యక్షుడు దిడ్డే నరేందర్ మాట్లాడుతూ పెరిక కులస్తులు ఐక్యంగా ఉండి అభివృద్ధి ఫలాలను అందరూ పొందాలని పేర్కొన్నారు. రాష్ట్ర పెరిక కుల సంఘ మాజీ సెక్రెటరీ చింతం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో పెరిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత, సమర్థత కలిగిన విద్యావేత్తలు, మేధావులు ఉన్నారని, గత ప్రభుత్వం మా సామాజిక వర్గాన్ని విస్మరించారని వక్కానిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మా సామాజిక వర్గం ముందువరుసలో ఉందని తెలిపారు. ఈ దన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం నాయకులు ఆక రాధాకృష్ణ, చింతం యాదగిరి, బేరే వీరన్న, శ్రీరాం వీరయ్య, కీత విజయ్ కుమార్, బోల్ల వీర ప్రతాప్, ఆప్పని సతీష్ కుమార్, నాంద్రే అమర్, చిట్టి బొమ్మల భిక్షపతి, బెడిదే అనిల్, భాస్కర్, శంకర్, పోతురాజు రాజేశ్వర్, దొంగరి శ్రీనివాస్, కుంట శ్రీనివాస్ పలువురు రాష్ట్ర, జిల్లా పెరిక కుల నాయకులు, విద్యావేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ మూవీని తిలకించిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో రజాకార్ మూవీని శుక్రవారం వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు తిలకించారు. వరంగల్ ఎస్2 లో వరంగల్ జిల్లా పదాధికారుల డివిజన్ అధ్యక్షుడితో కలిసి రజాకార్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ బాకం హరిశంకర్, రఘునాథ్ రెడ్డి, రత్నం, సతీష్ తదితరులు చూశారు.

## సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్:** కేఎంసీలోని ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన కార్యక్రమాన్నిఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందని, అత్యవసర సమయాలలో విద్యార్థులు ఎలా స్పందించాలనే విషయాలను ఈ కార్యక్రమం ద్వారా నేర్పించడంతో పాటు అత్యవసర సమయాలలో తక్షణమే స్పందించేలా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి మెడికల్ సర్వీస్ లభ్యమయ్యే లోగా అందించే చికిత్సనే ఫస్ట్ ఎయిడ్ అంటారని సీపీఆర్ చేసే విధానాన్ని సోదాహరణతో వివరించడం జరిగింది. ఆపద, ఎమర్జెన్సీ ఎప్పుడొస్తదో ఎవరికి తెలియదు కాబట్టి, ఫస్ట్ ఎయిడ్ నేర్చుకునే బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుశీల, స్టేట్ కోఆర్డినేటర్ జి.రమణ, రెడ్ క్రాస్ మెంబర్ డాక్టర్ విజయలక్ష్మి, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ గుడ్లలో మాయాజాలం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి సెంటర్లను బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ సందర్శించి పిల్లలకు బాలింతలకు ఇస్తున్న పౌష్టిక ఆహారంపై విచారించారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ మాట్లాడుతూ చిన్నారులకు గర్భిణీలు బాలింతలు, బలమైన పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీల ద్వారా కోడిగుడ్లను, బియ్యం, పప్పు మొదలగు పౌష్టిక ఆహారం ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. మండలం కేంద్రంలోని అయా గ్రామాలలో అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్న గుడ్లలో మాయాజాలం సాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు వారంలో ఆరు రోజుల పాటు నిత్యం గుడ్డు అంగన్‌వాడీల ద్వారా అందించాలి, అంగన్‌వాడీల్లో లబ్ధిదారులకు గుడ్లు పంపిణీ అవుతున్నా గుడ్డు పరిమాణం మాత్రం చాలా చిన్నవిగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

## సంరక్షలో ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే ను నిర్వహించారు. భారతదేశంలో మార్చి 13న జరుపుకునే ల్యాబ్ టెక్నీషియన్ డే, ల్యాబ్ నిపుణుల ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సహకారం, ఖచ్చితమైన పనిని గౌరవిస్తుందని తెలిపారు.

## రేపు హనుమకొండకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

### జిల్లా కోర్టులో పలు భవనాల ప్రారంభోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి. వినోద్ కుమార్, జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు శనివారం సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండలోని జిల్లా కోర్టుల సముదాయంలో పలు ప్రారంభోత్సవాలను చేయనున్నారని హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ లోని జిల్లా కోర్టుల సముదాయంలో వరంగల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీబీ న్యాయస్థానంతో పాటు, హనుమకొండ జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయస్థానం, ఈ-సేవ కేంద్రం, డిజిటలైజేషన్ వింగ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కోర్టు సముదాయంలో ఏర్పాటు చేసే సమావేశంలో రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే ఇతివృత్తం తీసుకుందన్నారు. పెరుగుతున్న ఆహార కల్తీని నిరోధించాల్సిన అవసరముందన్నారు. ఆహార కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార కల్తీ, వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలని వినియోగదారుల హక్కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. ప్రతి వస్తువు ఆన్ లైన్ లో లభిస్తున్నాయని, ఈ క్రమంలో ఆన్ లైన్ లో కూడా నాణ్యత లేని వస్తువులు, మోసాలు జరుగుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించుకుంటే ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చన్నారు. ప్రజల హక్కులకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వినియోగదారుల సంఘాల సహకారం తీసుకుంటామన్నారు. కన్స్యూమర్ ఫోరమ్స్ వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల అభినందనలు తెలియజేశారు.వినియోగదారుల ఫిర్యాదుల కోసం సెల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఏఎస్ఓ నరసింహారావు, డిటీలు రోజా రాణి, కృష్ణ, రమేష్, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు రతన్ సింగ్ ఠాకూర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తేరాల యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ఆదుకుంటాం

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉద్యమకారులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని తెలంగాణ మాజీ శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి అన్నారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకుడు గుర్రాల సుమన్ రెడ్డి ప్రమాదవశాత్తు చేయి విరగడంతో పరకాల లలిత నర్సింగ్ హోం హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా సిరికొండ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిరికొండ మాట్లాడుతూ తెలంగాణ కోసం, ఉద్యమించిన ప్ర తి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా నాయకులు లెంకాల రాజిరెడ్డి, రేగొండ మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపు భిక్షపతి, మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, మడికంటి ప్రభాకర్, రత్నం రవి తదితరులు పాల్గొన్నారు.

# రాముడిగా రణ్‌బీర్ కపూర్

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ ప్రొడ్యూసర్లతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్మాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో రాముడిగా స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. తాజాగా ఈ విషయంపై 'రామాయణ్' సీరియల్‌లో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ మాట్లాడారు. 'రణ్‌బీర్ గొప్ప నటుడు. తన యాక్టింగ్‌కు ఎన్నో అవార్డులు వచ్చాయి. చాలా కష్టపడి పనిచేస్తాడు. సంస్కారవంతుడు. నైతిక విలువలు కలిగిన వ్యక్తి. భారతీయ సంస్కృతిని గౌరవిస్తాడు. తన పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాడు. రాముడిగా కూడా ఉత్తమంగా నటిస్తాడని నా అభిప్రాయం' అని చెప్పారు. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఏప్రిల్‌లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి సందర్భంగా సినిమాపై అప్‌డేట్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీని వీఎఫ్‌ఎక్స్ ఎఫెక్ట్‌ల కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్‌ఈజీతో సంప్రదింపులు జరిపిందట. ఈ చిత్రం కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని వినియోగించాలని చిత్రబృందం యోచిస్తోందని అందుకే లుక్ టెస్ట్ కోసం కూడా త్రీడీ టెక్నాలజీని ఉపయోగించారని ప్రచారం సాగుతోంది.





## ఫ్యామిలీ స్టార్ నుంచి కళ్యాణి వచ్చా.. వచ్చా పాట విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న కుటుంబ కథా చిత్రం 'ఫ్యామిలీస్టార్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. 'కల్యాణి వచ్చా వచ్చా...' అంటూ సాగే యుగళ గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, గోపీసుందర్ స్వరాలు సమకూర్చారు. మంగ్లీ, కార్తీక్ ఆలపించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బేనర్‌పై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పరుశురామ్ పెట్ల దర్శకుడు. ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కేయూ మోహనన్.






## సెన్సార్ సభ్యుల ప్రశంసలు

చైతన్య రావ్, భూమి శెట్టి జంటగా నటించిన సినిమా 'షరతులు వర్తిస్తాయి' తాజాగా ఈ సినిమాకు సెన్సార్ ప్రశంసలు దక్కాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై శ్రీలత - నాగార్జున సామల, శారదా - శ్రీష్ కుమార్ గుండా, విజయ - డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈ నెల 15న గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ సభ్యులు క్లీన్ యు సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా మానవీయ విలువలు ఉన్న ఒక మంచి సినిమా రూపొందించారంటూ దర్శకుడు కుమారస్వామికి సెన్సార్ సభ్యులు ప్రశంసలు అందజేశారు. ఈ చిత్ర దర్శకుడు కుమారస్వామి కూడా సెన్సార్ బోర్డ్ సభ్యుడు అనే విషయం తెలియకుండానే బోర్డ్ మెంబర్స్ సినిమాను చూశారు. తర్వాత తమ సభ్యుడే ఇంత గొప్ప సినిమా తీయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమాపై సెన్సార్ బృందం స్పందిస్తూ.. తెలంగాణ సినిమా అనగానే కొన్నాళ్లుగా కనిపిస్తోన్న విపరీతమైన మద్యం సన్నివేశాలు, నిర్లక్ష్యపు ధోరణులకు భిన్నంగా 'షరతులు వర్తిస్తాయి'లో ఒక గొప్ప మానవీయ విలువలు చూపించారు. మానవ సంబంధాలతో నిండి ఉన్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని, తెలంగాణ నేపథ్యంలోనే కనిపించినా.. ఒక యూనిక్ కంటెంట్ ఈ చిత్రంలో ఉందని పేర్కొన్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'పన్నెండు గుంజలా పెళ్లి పందిరి' అనే పాట ప్రస్తుతం తెలంగాణలోని అన్ని పెళ్లి వేడుకల్లోనూ వినిపిస్తోంది. ఇప్పుడు సెన్సార్ బోర్డ్ నుంచి ప్రశంసలు దక్కడం సినిమా విజయం పట్ల మరింత నమ్మకాన్ని పెంచిందని ఈ సందర్భంగా నిర్మాత చెప్పుకొచ్చారు.



## పెళ్లి పీటలెక్కిన నటి మీరా చోప్రా

బాలీవుడ్ నటి మీరా చోప్రా వివాహబంధంలోకి అడుగుపెట్టింది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా మంగళవారం ఏడడుగులు వేసింది. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి పెళ్లి జరుగగా మీరా చోప్రా తన వివాహ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇక ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రియాంక చోప్రా, పరిణితి చోప్రా.. మీరాకు కజిన్లు. చోప్రా కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. అయితే ఈ పెళ్లికి ప్రియాంక చోప్రా రాలేదు. పవన్ కళ్యాణ్ 'బంగారం' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మీరా చోప్రా. ఆ తర్వాత 'వానస, మారో', 'గ్రీకు వీరుడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మీరా ప్రస్తుతం సఫేద్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

**బృందాలుగా వచ్చి సోదాలు**

**స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన అధికారులు**

**ఆమె ఫోన్లను సీజ్ చేసిన అధికారుల బృందం**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కవితకు సర్చ్ వారెంట్ తో పాటు అరెస్టు వారెంట్ అందజేశారు. కాగా కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఇంటికి శుక్రవారం ఐటీ, ఈడీ అధికారులు 10 మంది చేరుకొని సోదాలు నిర్వహించారు. ఐటీ, ఈడీ అధికారులతో కలిసి జాయింట్‌గా.. మొత్తం నాలుగు టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు చేశాయి. మరోవైపు కవిత నివాసం ముందు భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు.. పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ సోదాలతో బీఆర్ఎస్‌లో ఒకింత ఆందోళన మొదల్కెంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నిందితురాలుగా ఉన్న విషయం తెలిసిందే. పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ ఈ మధ్య హాజరుకాలేదు. ఇద్దరు మహిళా అధికారులతో సహా 10 మంది అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. కవితతో పాటు ఆమె భర్త వ్యాపారాలపైనా ఈడీ అధికారులు ఆరా తీశారు. ఇంట్లోకి ఎవరినీ అనుమతించలేదు. ఈ క్రమంలో కవిత రెండు ఫోన్లను అధికారులు సీజ్ చేశారు. ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు. మరోవైపు, కవిత నివాసం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవిత ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు దాదాపుగా మూడు గంటల పాటు సోదాలు చేపట్టారు. ఇంటిలో కవితతో పాటుగా ఆమె భర్త అనిల్ ఉన్నారు. ఇదిలావుంటే కవిత ఇంట్లో సోదాల నేపథ్యంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్.. కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్ కుమార్, ప్రశాంత్ రెడ్డితో కీలక భేటీ నిర్వహించారు. ఆమెను ఈడీ అరెస్ట్ చేస్తే న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలనే విషయమై సమాలోచనలు చేసినట్లు సమాచారం. కాగా కవిత అరెస్ట్ తో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆమె ఇంటికి చేరుకొని ఆందోలన నిర్వహించారు. ఈడీ, ఐడీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎలాంటి ముందస్తు అరెస్ట్ వారెంట్ లేకుండా ఎలా అదుపులోకి తీసుకుంటారంటూ ప్రశ్నించారు.

# వరంగల్ ఎంపీ సీటుకై సీపీఐ పట్టు

**ఢిల్లీలో అగ్రనేతలను కలిసిన అభ్యర్థి బీఆర్ లెనిన్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పార్లమెంటు స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని తాము గట్టిగా పట్టుబడుతున్నామని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించడం జరిగిందని, ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కో సీటు అడుగుతున్నామని, కాంగ్రెస్ హైకమాండ్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం అజయ్ భవన్ లో సీపీఐ జనరల్ సెక్రటరీ డి.రాజా, సెంట్రల్ సెక్రటేరియట్ మెంబర్లు రామకృష్ణ పాండా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిలను జిల్లాకు చెందిన సీపీఐ నాయకులతో పాటు టికెట్ ఆశిస్తున్న బీఆర్ లెనిన్ కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కు సంబందించి రాష్ట్ర, జిల్లా నాయకులతో చర్చలు జరిపారు. ఇండియా కూటమి పక్షాన సీటు కేటాయుంచాల్సిందిగా గట్టిగా కోరుతున్నామని, సీటు కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చిస్తున్నట్లు, ఎన్నికలకు సంబందించిన మీ ఏర్పాట్లు చేసుకోవాలని డి.రాజా సూచించారు. జాతీయ అగ్రనేతలను కలిసిన వారిలో బీఆర్ లెనిన్ తో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి ఉన్నారు.

# నాయబ్ తహసిల్దార్‌పై దాడి హేయమైన చర్య

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ డిమాండ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుటుంబ తగాదాల కారణంగా జనగామ డీటీపై దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. జనగామ వడ్లకొండ గ్రామానికి చెందిన ఒక కుటుంబం ధరణి రిజిస్ట్రేషన్ విషయంలో అకారణంగా నాయబ్ తాసిల్దార్ ను బాధ్యుడిని చేస్తూ ఆయనపై దాడికి దిగడాన్ని తెలంగాణ తహసీల్దార్ల సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్ బండి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి విక్రమ్ కుమార్ ఘటనపై తీవ్రంగా స్పందించారు. తల్లి తన పేరుపై ఉన్న ఆస్తిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ ద్వారా కూతురికి రిజిస్ట్రేషన్ చేసిందని ఈ విషయంలో బాధ్యులుగా ఉన్న నాయాబ్ తహసిల్దార్ జగన్ ధరణి చట్ట ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాలతో స్లాట్ బుక్ చేసి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. కేవలం కుటుంబ తగాదాలను కార్యాలయం వరకు తీసుకొచ్చి అకారణంగా అధికారులను దోషులుగా చేస్తూ దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. జనగామ ఘటనపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సంఘం కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. ఇలాంటి సమయంలో రెవెన్యూ ఉద్యోగులంతా ఐక్యంగా బాధితుడికి మద్దతుగా నిలవాలన్నారు.

# 22నుంచి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె బాట

**డీహెచ్ కార్యాలయంలో నోటీసుల అందజేత**

**పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈనెల 22నుంచి సమ్మె బాట పట్టనున్నారు. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ కోటీలోని డీహెచ్ కార్యాలయంలో నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ ఎంతో మంది ఆరోగ్యాన్ని కాపాడుతున్న కింది స్థాయి ఉద్యోగులు తిండి లేక అలమటించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత మూడు నెలలుగా డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సమస్య పరిష్కరించి ప్రతి నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన ఏడు నెలల పీఆర్సీ, ఎరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల 1వ తేదీన కాంట్రాక్టు ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించలని కోరారు. లేకుంటే ఈ నెల 22నుంచి నో వర్క్ నో పే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గతంలో విడుదల చేసిన 510, 730 జీవోలతో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి బేసిక్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెకండ్ ఏఎన్ ఎంలు యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ జై.పద్మ, రాష్ట్ర నాయకులు జయమ్మ, సునీత, స్వాతి, ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ సుమన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు చైతన్యంపై అవగాహన




**వరంగల్ వాయిస్, వరంగల్ :** త్వరలో జరుగనున్న సాధారణ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో హన్మకొండలోని డీఆర్ డీఓ కార్యాలయంలో శుక్రవారం స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్)-2024 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ఓటరు చైతన్యంపై అవగాహన కల్పించారు. టీఎల్ ఎఫ్, ఆర్ పీలు, ఓబీలకు ఎన్నికల నియమావళి, ప్రక్రియపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు ప్రాధాన్యంపై ప్రజల్లో ముఖ్యంగా యువకుల్లో చైతన్యం కలిగించి ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం టీఎల్ ఎఫ్, సీఓలు, ఆర్ పీలు, ఓబీలచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఓ కౌసల్య దేవి, బల్దియా టీపీ ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్, డీఎంసీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సీపీని కలిసిన బీఆర్ఎస్ నేతలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కోరారు. హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో సీపీని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పార్టీ నాయకులు శిలాఫలకాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుల అధికార నివాసం ( క్యాంప్ ఆఫీస్ ) వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవం నాటి శిలాఫలకాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశారని, అంతేకాకుండా ఇటీవల వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలియజేశారు. బీఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా సీపీని కలిసిన వారిలో మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఎల్లావుల లలితా యాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్ రావు, విజయ లక్ష్మీ సురేందర్, రాజు లోహిత, నాయకులు కుమార్ యాదవ్, పరుశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు మోగనున్న ఎన్నికల నగారా

**షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం**

**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధమైంది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం విరీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ విరీడియా వేదికగా అధికారికంగా వెల్లడిరచింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com